మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల్/నారాయణపేట



# వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలి

- నెల రోజులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి
- హాస్టల్ వసతి కల్పించాలి
- పదో తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించాలి
- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి, హాజరైన అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి నెల రోజుల పాటు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, దూర ప్రాంతాల నుంచి వచ్చే పదవ తరగతి విద్యార్థులకు అవసరమైతే నెల రోజుల పాటు హాస్టల్ వసతి కల్పించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి సూచించారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత తోమెరుగైన ఫలితాలుసాధించేందుకు ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న ప్రతి పదవ తరగతి విద్యార్థి తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పాఠశాల వారీగా,సబ్జెక్ట్ వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఎస్ఎస్‌సీ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఈ నెల రోజుల పాటు ఏ విధమైన ప్రణాళికతో ముందుకు సాగుతారో వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని,దానికి అనుగుణంగా చర్యలు అమలు చేయాలని సూచించారు. పదవ తరగతి పాస్ కాకపోతే విద్యార్థుల భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని, అందువల్ల ప్రతి పాఠశాలలోని ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గణితం, భౌతిక శాస్త్రం, సైన్స్ వంటి సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ఎస్ఎ 1 పరీక్షల్లో తక్కువ ఉత్తీర్ణత శాతం ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ప్రశ్నిస్తూ, విద్యార్థులు ఎందుకు ఫెయిల్ అవుతున్నారనే విషయంపై చర్చించారు.విద్యార్థులు రెగ్యులర్‌గా తరగతులకు హాజరు కావడం లేదని అధికారులు చెప్పగా,దీనిపై స్పందించిన కలెక్టర్ పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలుతీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులకు ఏ సబ్జెక్టులు కఠినంగా ఉన్నాయో గుర్తించి, సరైన ప్రణాళికతో ముందుకు సాగితే తప్పకుండా 100 శాతం ఉత్తీర్ణత సాధించవచ్చని అన్నారు. కేజీబీవీ పాఠశాలలు ఎట్టి పరిస్థితుల్లోనూ 100 శాతం ఫలితాలు సాధించాలని స్పష్టం చేశారు.విద్యార్థులు రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చేలా గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, స్వయం సహాయక సంఘాలతో సమన్వయం చేసుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థుల పురోగతిని పర్యవేక్షించాలని, అలాగే ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు 100 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల కుల, ఆదాయ ధ్రువపత్రాల కోసం తహసిల్దార్లతో సమన్వయం చేసుకొని ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ ప్రశాంత్, జీసిడివో అస్రాఖాద్రి, అన్ని మండలాల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రలోభాల పర్వం



- ఇంటింటికి మద్యం బాటిళ్లు?
- ఓటు పక్కదారి పట్టకుండా ముందస్తు చర్యలు
- కాలనీలో నేతల హామీల వర్షం

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** వనపర్తి పురపాలక సంఘం ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. పురపా లక సంఘం ఎన్నికలు షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి ఆశావహులు ప్రచారా లు ప్రారంభిం చారు. నామినేషన్ వేసిన అభ్య ర్థులు, పార్టీ ఆశావహులు వార్డులలో ఉన్న యువకులకు దావతులు ఇస్తున్నారు. ముందు మందు పార్టీలు,తర్వాత ఓటుకు నగదు ఇస్తామని ఒప్పందాలు చేసుకుంటున్నారు. పురపాలక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు యువకులకు మాంసం, మద్యంతో గాలం వేస్తూ యువతను మచ్చిక చేసుకుంటున్నారు. కొంతమంది నాయకులు ఇంటింటికి మద్యం బాటిల్ల పంపిణీ ప్రారంభించారు. పెద్దలకు హామీల వర్షం :పురపాలక ఎన్నికలలో ఆయా వార్డులలోని ఓటర్లు చెప్పే ప్రతి పని చేస్తామని పోటీ చేసే అభ్యర్థులు కాలనీ పెద్దలకు హామీలు ఇస్తున్నారు.తాము గెలిచిన పెత్తనం అంత మీదనేనని మీరు ఎలా చెబితే అల నడుచు కుంటానని జోరుగా మంతనాలు సాగిస్తున్నారు. పురకపాలక సంఘం పరిధిలోని అన్ని వార్డుల్లో అభ్యర్థులు హామీలు ఇస్తూ ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో అభ్యర్థులు బీజీగా ఉన్నారు. ఎన్నికల బరిలో దిగిన వ్యక్తులు ఓటుకు నోటు ఇవ్వనున్నట్లు సమాచారం.

# బయోమెట్రిక్ అప్‌డేట్ వేగవంతం చేయాలి : కలెక్టర్ విజయేంద్ర బోయి



మానిటరింగ్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఉచిత బయోమెట్రిక్ అప్డేట్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని పాఠశాల విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేషన్ అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శనివారం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ (డిఎల్ఎఎంసి)సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యా శాఖకు సంబంధించిన విద్యార్థుల ఆధార్ కవరేజ్, మ్యాండెటరీ బయో మెట్రిక్ అప్డేట్ (ఎంబియు) పై ప్రత్యేకంగా కలెక్టర్ సమీక్షించారు. అనాథ, ఆశ్రయం గృహాల్లో ఉన్న ప్రతి పిల్లవాడికి ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆధార్ నమోదు పూర్తి చేయాలని సూచించారు. 06 సంవత్సరాల పిల్లలలో ప్రధానంగా జనన సర్టిఫికేట్ లేకపోవడం కారణంగా నమోదు జరగలేదని గుర్తించారు. జనన సర్టిఫికేట్లు జారీ చేసే శాఖలు వేగవంతం చేయడంతో పాటు సర్టిఫికేట్ తీసుకునే సమయంలోనే ఆధార్ నమోదు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. 18 సంవత్సరాల పైబడిన వారి ఆధార్ ధృవీకరణ కేసులు రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్నట్లు గమనించి, తహసీల్దార్లు రాష్ట్ర ధృవీకరణ పోర్టల్‌లో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. సోషల్ వెల్ఫేర్ , మైనారిటీ శాఖల స్కాలర్‌షిప్‌లలో ఆధార్ సమస్యలు పీవీటీజీ (పివిటిజి) సముదాయాల ఆధార్ నమోదు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల కొత్త నమోదు,జెండర్ అప్డేట్ 100 సంవత్సరాలు పైబడిన వారి ఆధార్ ధృవీకరణప్రభుత్వ పథకాలు,పరీక్షలు మరియు ఇతర సేవల సమయంలో ఇబ్బందులులేకుండా ఉండేందుకు ప్రతి పౌరుడు తన ఆధార్ నమోదు,అప్డేట్ పూర్తి –మిగతా4లో..

# ముమ్మరంగా తనిఖీలు

## ఎర్రమన్ను గుట్ట చెక్‌పోస్ట్ వద్ద నగదు పట్టివేత



వస్త్రాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు



నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**నారాయణపేట, ఫిబ్రవరి 7 ప్రభాత వార్త:** నారాయణ పేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలనే జిల్లా ఎస్పీ డా.వినీత్ ఆదేశాల మేరకు,పేట పట్టణ పరిధిలోని ఎర్రమ న్ను గుట్ట చెక్‌పోస్ట్ వద్ద టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసు లు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా గుర్మిట్కల్ నుంచి పేట వైపు వస్తున్న ఒక వాహనంలో రూ.1,57,420 విలువైన వస్త్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వస్త్రాలను గుర్మిట్కల్‌కు చెందిన మహమ్మద్ తఖి తండ్రి అసదుల్లా,ఎండీనవాజ్ తరలిస్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిబంధనల ప్రకారం ఈ వస్త్రాలను గ్రీవెన్స్ కమిటీకి అప్పగించారు. అదేవిధంగా చెక్‌పోస్ట్ వద్ద అనుమానాస్పదంగా నగదు తరలిస్తున్నఇద్దరి వద్ద నుంచి మొత్తం రూ.2,89,300 నగదును పోలీసులు సీజ్ చేశారు గుర్మిట్కల్‌కు చెందిన మల్లికార్జున, బలిచక్రం వద్ద నుంచి రూ.1,80,000, ఎండీ జాఫర్ తండ్రి అబ్దుల్ అబీజ్ వద్ద నుంచి రూ.1,09,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదును కూడా ఎన్నికల నియమావళి మేరకు గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిస్పక్షపాతంగా జరగాలంటే ప్రజలు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనుమతులులేకుండా నగదు లేదా వస్తువులు తరలించరాదని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకు చెక్‌పోస్ట్‌ల వద్ద వాహనాల తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# వైభవంగా తిక్క వీరేశ్వర స్వామి రథోత్సవం

**అయిజ ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి వైభవంగా రథోత్సవ కార్యక్రమం జరిగింది రథోత్సవ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో మండల పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు అలాగే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా దేవ బండ గ్రామానికి చెందిన కోలాటం మాస్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో మిట్టదొడ్డి చిన్నారులచే కోలాటం ప్రదర్శన నిర్వహించారు ఈ కోలాటం భక్తులను ఆకట్టుకున్నాయి అలాగే శనివారం బ్రహ్మోత్సవాల భావన నిర్వహించే వరహా పోటీలు పుర హోరగా జరిగాయి ఈ పోటీలను తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చారు.



శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ మోసపోతాం..

- బీజేపీ అభ్యర్థులను గెలిపించండి
- 37వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా శ్రీలేఖను గెలిపించండి
- మేయర్ పీఠంపై జెండా ఎగురవేయాలి
- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ పిలుపు



మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ, చిత్రంలో 37వ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీలేఖ

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** 2వేల పెన్షన్ 4వేలకు పెంచుతామని,18 ఏళ్ల పైబడిన మహిళలకు రూ.2500 ప్రతినెల ఇస్తామని అంటే మహిళలు కాంగ్రెస్ కి ఓటు వేశారని, ఒక్క పథకం కూడా అమలు చేయలేదని ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ కు ఓటు వేస్తే మోసపోతారని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. నిరుద్యోగ భృతి, తులం బంగారం, ఎలక్ట్రికల్ స్కూటీలు ఇలా అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని విమర్శించారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌లలో నాలుగు చోట్ల ప్రచారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సి పాలిటీలకు,మున్సిపల్ కార్పొరేషన్‌లకు నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని స్పష్టం చేసారు. సీసీరోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, త్రాగు నీటి సరఫరాలకు నిధులు ఇస్తుంది కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందన్నారు. చిరు వ్యాపారులకు రుణాలు ఇస్తుందే మోడీ ప్రభుత్వం అని స్పష్టం చేసారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కు ఓటు వేయమంటే హామీలు అమలు చేశారా అని అడగాలని సూచించారు. ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ వాళ్లకు లేనే లేదన్నారు. తిమ్మసానిపల్లి, వీరన్న పేట, మోతినగర్, బోయపల్లి రైల్వే బ్రిడ్జి మంజూరు చేయించమన్నారు. ముస్లిం అంటే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటే ముస్లిం అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. హిందువుల ఓట్లు కాంగ్రెస్ కి అవసరం లేదంట, హిందువులు అంత ఏకంఅయ్యి హిందువుల బలం కాంగ్రెస్ కి తెలియజేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు ఓటు వేస్తే మోరీలో వేసినట్లే మీ ఓటు వృధా అవుతుందన్నారు.

**శ్రీలేఖను గెలిపించండి..** 37వ బీజేపీ కార్పోరేటర్ అభ్యర్థి శ్రీలేఖ రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని, వార్డు అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని ఎంపీ డీకే అరుణ అన్నారు.

# మక్తల్‌లో పుర ప్రచార హోరు

## బరిలో ఉన్న అభ్యర్థులతో కలిసి ప్రచారంలో పార్టీ నేతలు



ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి శ్రీహరి

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో ప్రచార హోరు వేడెక్కింది. పోటా పోటీగా అభ్యర్థులు వార్డుల వారిగా ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. మంత్రి వాకిటి శ్రీహరి పలు వార్డులలో ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు.కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే శ్రీహరి సతీమణి లలితమ్మ పలు వార్డులో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రచారంలో మునిగిపోయారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి కిరాణా దుకాణాలు, హోటల్లు పలు విధాలుగా ఓటర్లకు అభ్యర్థించి వారు గెలిస్తే అభివృద్ధిలో భాగ స్వాములు అవుతామని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అటు బిజెపి రాష్ట్ర నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య ఆధ్వ ర్యంలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు స్వతంత్ర అభ్యర్థులు అందరూ తమకే ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి రెండు రోజులే మిగలడంతో అధికార ప్రతిపక్ష నాయకులందరూ ప్రచారాన్ని హోరెత్తించి మక్తల్ పట్టణం పూర్తి స్థాయిలో ప్రచారంలో మునిగిపోయిందని చెప్పవచ్చు. ఈ ప్రచారంలో ఆయా మండలాల అధ్యక్షులు, ఆయా పార్టీ ముఖ్య నాయకులు, ఆయా పార్టీ నాయకులు మహిళలు, యువకులు అందరూ పాల్గొన్నారు.

# భద్రత కట్టుదిట్టం..

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ఎస్పీ డి.జానకి ఫోకస్
- స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ నెంబర్-11, బండమీదిపల్లి ప్రాంతంలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డి.జానకి సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రతా చర్యలపై సంబంధిత అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రాకపోకలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ఓటర్లు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద కాంపౌండ్ వాల్ లేని ప్రాంతాల్లో తాత్కాలిక బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల అదనపు బందోబస్తు సిబ్బందిని నియమించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ, సౌకర్యాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, మహబూబ్‌నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# సర్వేలన్నీ కాంగ్రెస్ వైపే..

- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధికి బాటలు వేయండి
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బోయనపల్లి తూర్పు 39వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి హాజీరా బేగం సిరాజ్ మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహబూబ్‌నగర్‌ను మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేసుకున్నామని, ఆ తరువాత నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. నగర వ్యాప్తంగా సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, హైమాస్ట్ విద్యుత్ దీపాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, మహిళా సంఘాల భవనాల నిర్మాణం వంటి అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అధిక నిధులు మంజూరవుతాయని, తద్వారా మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మన మట్టి బిడ్డగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండడం మహబూబ్ నగర్‌కు అదృష్టమని, ఆయన ఆశీస్సులతో అభివృద్ధికి విస్తృతఅవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ప్రజల ఆశీర్వాదంతో –మిగతా4లో..

# ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యా , వైద్య రంగానికి పెద్దపీట

## తమిళనాడు ఏఐసీసీ పరిశీలకులు డా. చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యా, వైద్య, క్రీడా రంగానికి పెద్ద పీట వేసిందని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తమిళనాడు ఏఐసీసీ పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక గురుకుల బాలుర పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎంకప్ నియోజకవర్గ స్థాయి క్రీడలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని, ఉన్నత శిఖరాలకు అధిరోహించి అచ్చంపేట తాలుక కు వన్నె తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడలు ప్రారంభించిన వారిలో అచ్చంపేట ఎమ్మెల్యేతో డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మండల విద్యాధికారి జీవన్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడుపాల గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ గోపిశెట్టి శివ, రెండో వార్డు ఇంఛార్జి మంత్రాల లాలూ యాదవ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో బాసు హనుమంతు నాయుడు

## గద్వాల గడ్డపై గులాబీ జెండా ఎగరాలి

● గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ బాసు హనుమంతు నాయుడు

**గద్వాల ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** గద్వాల మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరాలని గద్వాల నియోజకవర్గ బిఆర్‌యస్ పార్టీ ఇంచార్జీ బాసు హనుమంతు నాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బాసు హనుమంతు నాయుడు పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 37వ వార్డులో బిఆర్ యస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మంజులరాణి కిరణ్ కు మద్దతుగా బాసు హనుమంతు నాయుడు ఇంటింటికి విస్తృతంగా తిరిగి, బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి, వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గద్వాల పట్టణంలో నీతివంతమైన పాలన కెసిఆర్ హయాంలో అందించామని రోడ్ల విస్తరణ, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విశాలమైన క్రీడా మైదానం, 24గంటల మంచి నీటి సదుపాయం కల్పించాలని, మరోసారి సుపరిపాలన కావాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలులో కెసిఆర్ దేశంలోనే చరిత్ర సృష్టించారని రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ ్మ కెసిఆర్ కిట్లు, కంటివెలుగు, బతుకమ్మ చీరలు, ఆసరా పింఛన్లు విద్యార్థులకు విద్యా బరోసా అందించి సంక్షేమంలో, అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని అందుకే కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలంటే మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ యస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల పట్టణ అభివృద్ధి కోసం కృషి

● ఎమ్మెల్యే తనయుడు సాయి సాకేత్‌రెడ్డి



ప్రచారంలో ఓట్లను అభ్యర్థిస్తున్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి

**గద్వాల ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** పట్టణంలోని 30వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి డాక్టర్ నర్సింగ రావు ను గెలిపించాలని ఎమ్మెల్యే తనయుడు సాయి సాకేత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా శనివారం కౌన్సిలర్ అభ్యర్థి నర్సింగ రావుకు మద్దతుగా సాయి సాకేత్‌రెడ్డి 30వ వార్డు సుంకు లమ్మమెట్టు వీదిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..గద్వాల పట్టణ అభివృద్ధి కోసంఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని, భౌష్యత్తులో గద్వాల పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపు నిచ్చారు. ప్రతి వార్డ్ సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందనీ, అదేవిధంగా ప్రతి వార్డ్ లో పార్కులు, వీధిదీపాలు, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యావంతుడు, సమర్థుడు మంచి మనసున్న వ్యక్తి డాక్టర్ నర్సింగరావు ప్రజాసేవకై మీముందుకువస్తున్నాడు. ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండన్నారు. ఫిబ్రవరి 11వ తేదీ జరిగే పోలింగ్ లో ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్, రాములు, సుదర్శన్, రాజేష్, గంట రమేష్, నవీన్‌రెడ్డి, జనార్ధన్, గీతారెడ్డి, రెహమాన్, వెంకటేష్, సి.వై అనిల్, శివశంకర్ పాల్గొన్నారు.

## అభివృద్ధికై మరోసారి ఆశీర్వదించండి

● 30 ఏళ్లుగా మీ ముందే ఉన్నాను ● 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఆవుల శ్రీలత రమేష్



ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసి అభివృద్ధి వైపు నడిచే బిఆర్ఎస్‌పార్టీకే తమ అమూల్యమైన ఓటును వేసి మరో అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని 27వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఆవుల శ్రీలత, రమేష్ కోరారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా శనివారం వారు ఇంటింటి ప్రచారం చేస్తూ అవార్డులో చేసినటువంటి అభివృద్ధి పనులను వివరించారు. నిత్యం వార్డు ప్రజలతో మమేకమై దాదాపు 30 సంవత్సరాలుగా కాలనీ వాసులకు అందుబాటులో ఉండే బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఆవుల శ్రీలత, రమేష్ ను తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. గతంలో తనకు అవకాశం ఇచ్చినప్పుడు వార్డులోని సిసి రోడ్లు, పార్కులు, హై మస్ట్ లైట్లు వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. నిరంతరం డబ్బుల కోసం పార్టీలు మారే వారిని కాకుండా వార్డు కోసం కట్టుబడి ఉండి పని చేసే వాళ్లనుఎన్నుకోవాలని కోరారు. ప్రచారంలో ఆవుల రమేష్, కృష్ణయ్య, నందిమల్ల రమేష్, రఘుబాబు, ఖలీల్ ,బాలరాజ్, తిరుపతి యాదవ్, రాజు యాదవ్ ,మన్యం ,కృష్ణయ్య, కవిత, రేణుక, సరోజమ్మ, సరస్వతి కాలనీవాసులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రచారానికి అపూర్వ స్పందన

● 18వ వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా : కాంగ్రెస్ అభ్యర్థి పిడి జయనందం



వార్డు ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థి పిడి జయనందం

**వనపర్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాలు జోరుగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మున్సిపాలిటీలోని 18వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పిడి జయనందం ప్రచారానికి అపూర్వ స్పందన వచ్చింది. వార్డులల్లో నెలకొన్న సమస్యలపై క్షుణంగా ప్రజల అభిప్రాయాలతో తెలుసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌లో సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుందని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సహకారంతో 18 వ వార్డును రెట్టింపు అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేయడానికి తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కంకణం కట్టుకొని జన నీరాజనం పలుకుతున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిడి జయనందం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళానందం బాబు, విశ్వంబాబు, గందం లక్ష్మయ్య, బషీర్, చెన్నయ్య, రాహుల్ రాయ్, మ్యాకలచెంద్రయ్య పాల్గొన్నారు.

## శివాలయ నిర్మాణానికి కమిటీ సభ్యుల విరాళం

**నవాబుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి గ్రామ హనుమాన్, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధుల సమక్షంలో రూ.40 వేలు తమ వంతు విరాళంగా ఇచ్చారు. దైవచింతనలో భాగంగా ఈ విరాళం చేసామని దాతలు కూడా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తోడ్పడవలసిందిగా ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జయసింహ్‌రెడ్డి, రామచంద్రయ్య, సుదర్శన్, కొండూటి నరేష్, జగన్ రాములు, యాదయ్య, శ్రీశైలం, రఘునందన్, గణేష్, బుచ్చయ్య, విష్ణు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా

# ఫిబ్రవరి 11న పబ్లిక్ హాలిడే

● ఓటు హక్కు వినియోగానికి వేతనంతో కూడిన సెలవు ● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11 (బుధవారం) నాడు పబ్లిక్ హాలిడే ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న ఎన్నికలు జరగనున్న గద్వాల, అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ-ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు జరగనున్న సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, వ్యాపార సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు తమఓటు హక్కును వినియోగించుకునేలా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 మంగళవారం నాడు కూడా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఓట్లలెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు అయిన ఫిబ్రవరి 12 గురువారం, లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 శుక్రవారం రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

## త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేయాలి

● జిల్లా హౌసింగ్ అధికారి హరి నాయక్



ఇళ్ళ నిర్మాణం పరిశీలిస్తున్న హౌసింగ్ జిల్లా అధికారి హరి నాయక్

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చేయాలని హౌసింగ్ జిల్లా అధికారి హరి నాయక్ కోరారు. శనివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనులను పరిశీలించారు. సూపర్ చెక్ కింద 13 ఇళ్లను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు తో మాట్లాడుతూ గ్రామంలో ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి అయ్యేలా కృషి చేయాలని డిఇ కోరారు. ఎల్ 3 వారి కి ఇండ్లు నిర్మించాలని సర్పంచ్ హౌసింగ్ అధికారులను కోరగా ఎల్ 3 స్టేజ్ లో ఉన్న వారు గతంలో ఇందిరమ్మ ఇల్లు అయినవారు, ఆర్ సిసి ఉన్న ఇంటి ముందు ఫోటో దిగిన వారు చెల్లరని, ఉమ్మడి కుటుంబం అనీ రాయించిన వారు ఎల్ 3 కిందికి రావడంతో వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో అర్హులు కారని డిఇ వివరించారు. పూరి గుడిసెలో జీవిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యత అని, సర్వే ప్రకారం అద్దె ఇంటిలో ఉన్నవారు అర్హులని, గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై పునాది బిల్లులు తీసుకున్నవారు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అర్హులు అని డిఇ హరి నాయక్ సర్పంచుకు వివరించారు. అర్హులై ఉండి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోలేని స్థోమత లేని వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ పరిస్థితిలో పూరి గుడిసెలో ఉన్న వారి పేర్లు తొలగించకుండా డిఆర్‌డిఓ, ఐకెపి వారి ఆర్థిక సహకారంతో నిర్మాణం చేపడితే లబ్ధిదారుని బిల్లులు బ్యాంకుకు లింకేజ్ చేసి నేరుగా వచ్చిన బిల్లులు బ్యాంకులో జమ చేసే విధంగా కృషి చేస్తామని అలాంటి వారు ఉంటే స్థానిక ప్రజా ప్రతినిధులు ఐకెపి వారిని ఒప్పించినిర్మాణం పూర్తియేలా కృషి చేయాలని వివరించారు. జిల్లా హౌసింగ్ అధికారి హరి నాయక్‌తో పాటు గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, ఎఇ వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ లు ఉన్నారు. అనంతరం సూపర్ చెక్‌లో ఉన్న 13 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పరిశీలించారు.

## ఉప్పునుంతల పీఎంశ్రీ విద్యార్థుల నాగార్జునసాగర్ క్షేత్ర పర్యటన



విహార యాత్ర నిర్వహించిన పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి పరిశీలన ఎంతో అవసరమని ఉప్పునుంతల పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. విద్యా విహార యాత్రలో భాగంగా శనివారం పాఠశాల విద్యార్థులు నాగార్జునసాగర్‌కు క్షేత్ర పర్యటన (ఎక్స్‌పోజర్ విజిట్) నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాగార్జున సాగర్‌లోని ప్రధాన జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు. నీటి ప్రవాహం ద్వారా విద్యుత్ ఎలా ఉత్పత్తి అవుతుందో ఇంజనీర్లను అడిగి తెలుసుకుని, జల విద్యుత్ ఉత్పత్తి విధానంపై ప్రత్యక్ష అవగాహన పొందారు. విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను దగ్గర నుంచి చూసిన విద్యార్థులు ఆసక్తితో ప్రశ్నలు అడుగుతూ తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థులు కృష్ణానదిలోలాంచీ ప్రయాణంద్వారా నాగార్జున కొండకు చేరుకున్నారు. పురావస్తు మ్యూజి యాన్ని సందర్శించి, బౌద్ధ మతానికి సంబంధించిన ప్రాచీన శిల్పాలు, శాసనాలు, విగ్రహాలు మహానుభావుడు ఆచార్య నాగార్జు నుడి జీవితం, తత్వశాస్త్రం, చరిత్రను ఆసక్తిగా గమనించారు. ప్రాచీన భారతీయ సంస్కృతి, బౌద్ధధర్మం విశిష్టతపై విద్యార్థులకుస్పష్టమైన అవగాహన ఏర్పడింది. పాఠశాల రాజస్వ ప్రధానో పాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, చారిత్రక స్పృహ, పరిశీలనా, నైపుణ్యాలు పెంపొందించడమే ఈ విద్యా విహారయాత్ర ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణ విశిష్టతను, ప్రాచీన నాగార్జున కొండ సంస్కృతిని నేరుగా చూడటం విద్యార్థు లకు ఒక మరిచిపోలేని అనుభూతిని అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలరాజస్వ ప్రధానో పాధ్యాయులుజటప్రోలు శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు నీలంశ్రీధర్, పోకలసతీష్, చంద్రశేఖర్, శ్యాంసుందర్‌గౌడ్, అజ్మతుల్లా, శ్రీనివాసులు, రాజవర్ధన్‌రెడ్డి, వీరోజు రాజు, మల్లారెడ్డి, విద్యార్థులు పాల్గొని విహార యాత్రను విజయవంతంగా నిర్వహించారు.

## ఎస్జీటీ పోస్టుల రద్దు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

● పీఆర్‌టియూ టీఎస్ స్టేట్ సెక్రటరీ అమరేంద్ర సాగర్



పీఆర్‌టియూ టీఎస్ స్టేట్ సెక్రటరీ అమరేంద్ర సాగర్

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలలో కీలకమైన ఎస్జీటీ పోస్టులను రద్దు చేయడం వలన తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అందుకే ఎస్జీటీ పోస్టుల రద్దు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని పీఆర్టీయూ టీఎస్ స్టేట్ సెక్రటరీ అమరేంద్ర సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2325 ఎస్జీటీ పోస్టులను రద్దు చేయాలన్న ప్రతిపాదన పూర్తిగా అశాస్త్రీయమని ఆయన అన్నారు. కొత్తగా అవసరమైన 2064 పోస్టులు సృష్టించకుండా, ప్రాథమిక విద్యకు వెన్నుముకలాంటి ఎస్జీటీ పోస్టులను రద్దు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. ఈ నిర్ణయం అమలైతే గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటాయని హెచ్చరించారు. ఇప్పటికే చాలా ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని ఇలాంటి పరిస్థితులలో ఎస్జీటీ పోస్టులను రద్దు చేయడం వల్ల విద్యార్థులు నష్టపోతారని ఆయన చెప్పారు. ఎస్జీటీ ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యావ్యవస్థకి మూల స్తంభాలని, గత మూడు దశాబ్దాలుగా వారికి సరియైన ప్రమోషన్‌లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ చేసిన ప్రతిపాదనలపై ప్రభుత్వంవెంటనే పునరాలోచన చేయాలని కోరారు. విద్యారంగాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని పీఆర్టీయూ టీఎస్ స్టేట్ సెక్రటరీ అమరేంద్ర సాగర్ విజ్ఞప్తి చేశారు.

## సివికె అచ్చంపేట కప్ ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు ప్రారంభోత్సవం చేస్తూ ప్రతిజ్ఞ చేస్తున్న క్రీడాకారులు



**ఉప్పునుంతల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** సివికే అచ్చంపేట ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ 2026ను తమిళనాడు ఏఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ శనివారం ప్రారంభించారు. అనూష ప్రాజెక్ట్స ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో నల్లమల్ల ముద్దుబిడ్డ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించే సివికె అచ్చంపేట ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ను అచ్చంపేట పట్టణంలోని రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ జరుపుకోవడం చాలా శుభ పరిణామం అని, ఈ ప్రాంత వాసులు అన్నిరంగాల్లో ముందుకివెళ్లడానికి, ఐక్యత, ఉత్సాహం కల్పించడానికి క్రీడలు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఎంతో మంది క్రీడాకారులు ఇతర రాష్ట్రాల నుంచి నల్లమల్ల ప్రాంతంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ కు పాల్గొనడం మన ప్రాంతంఎంతో అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియంలో అన్ని రకాలుగా, అన్ని హంగులతో వచ్చేసిన నాటికి పూర్తిస్థాయిలో స్టేడియం నిర్మాణం నిర్మించడం జరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. క్రీడాకారులు, ప్రేక్షకులు, క్రీడాకారులు, ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా చేరి విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, పదర మాజీ జడ్పిటిసి రాంబాబు, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు కటకం రఘురాం, కపిలవాయి చంద్రమోహన్, సాదిక్, ప్రతి పటేల్, వంశీ, రమేష్, మేరజ్ తదితరులున్నారు.

## ఈవీఎం గోదాం భద్రతపై నిరంతర నిఘా అవసరం



ఈవిఎం గోదాంను పరిశీలిస్తున్న అధికారులు

**నారాయణపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లాలో ఈవీఎం గోదాం భద్రతపై నిరంతరం నిఘా పెట్టాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ఆదేశించారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాంను ఆయన పరిశీలించారు. వీవీప్యాట్‌లు, ఈవీఎంల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. గోదాం వద్ద ఎంత మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారో, గోదాం చుట్టూ ఉన్న ప్రహరీ స్థితి, సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు జయసుధ, రాణిదేవి పాల్గొన్నారు.

## ఆదిబసవేశ్వర స్వామి ఆలయానికి భక్తుల విరాళం అందజేత



ఆది బసవేశ్వర ఆలయానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

**శీరంగాపూర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆదిపసవేశ్వర స్వామి ఆలయానికి భక్తులు విరాళాలు ఇవ్వడం జరిగింది. శ్రీరంగాపూర్ సర్పంచ్ మద్దిలేటి రూ.6వేలు, కుమ్మరి గోవిందు రూ.5001, ఆటో స్వామి 3116, కాల రాముడు 2016, ఆది బసవేశ్వర స్వామి ఆలయానికి ఇవ్వడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ విరాళాలు అందజేసిన వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ మల్లికార్జున భ్రమరాంబ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేయడం జరిగింది. నేడే ఇరుముడి కార్యక్రమం మహోత్సవం శ్రీరంగాపూర్‌లోని ఆది బసవేశ్వర స్వామి ఆలయం నందు నేడు ఇరుముడి కార్యక్రమ మహోత్సవం ఉంటుంది. కనుక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని కృప పొందాలని ఆలయ కమిటీ చైర్మన్ ఆంజనేయులు తెలియజేయడం జరిగింది.

## శనైశ్చరస్వామికి తిల తైలాభిషేకాలు



శనైశ్చరస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**బిజినేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీజేష్ట దేవి సమేతశనీశ్వర స్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనీశ్వర స్వామికి ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి వేదమంత్రోచ్చారణ మధ్య స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వైభవంగా జరిగాయి. శనీశ్వర స్వామివారిని భక్తీ పూర్వకంగా పూజించిన భక్తులకు దోషాలను పోగొట్టి మానవులకు కోరుకున్న కోరికలను తీర్చి శుభ ఫలితాలనుఅందిస్తారని ఆన్నారు. ముఖ్యంగా జన్మరిత్యా గోచార రీత్యా అష్టమ శని అర్ధాష్టమ శని ఏలినాటి శని దోషాలు నివారణ జరుగుతాయని అన్నారు. జన్మ రిత్యా, గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. పుష్యమి నక్షత్రంఉన్న రోజు, అమావాస్య రోజు స్వామి వారిని కొలవడం ఇంకా విశేష ఫలితం ప్రాప్తి ఇస్తుందన్నారు .స్వామివారినీ ఇష్టమైననువ్వుల నూనె, నువ్వులు బెల్లము, జమ్మి ఆకు, నల్లనివస్త్రాలు, నీలిరంగు, జిల్లేడు పూలతో పూజిం చడంతో, దానంచేయడంతో స్వామివారిఅనుగ్రహం ప్రాప్తి స్తుందని అన్నారు. గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శనివారం జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం వారు పరిసరాల పరిశుభ్రత కాలనుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తత బాల కార్మికుల నిర్మూలన మహిళల్లో రక్తహీనత డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాల దుర్వినియోగం తదితర అంశాల పట్ల అవగాహన కలిగించడం కోసం తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం వారు డప్పులు కొడుతూ పాటలు పాడి ప్రజలను చైతన్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణ్ కారి కాజా కళాజాత బృందం టీంలీడర్ ఏం.సువర్ణ, ఎస్.శ్రీనివాసులు, డప్పు నరసింహ, జి.శివలింగం, డి.కృష్ణయ్య, ఎం.రాధా, ఎస్.శ్రీదేవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జాతీయ స్థాయి ఖోఖోకు మద్దూర్ విద్యార్థి ఎంపిక



విద్యార్థినిని సన్మానిస్తున్న దృశ్యం

**మద్దూర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)కు చెందిన విద్యార్థి గణేష్ ఖోఖో క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. గత నెల నారాయణపేట జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ ఖోఖో పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప తెలిపారు. ఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో ఐదు రోజులపాటు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు బాలాజీతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

## అనుమతి పత్రాలను పరిశీలించిన ఎస్సై

**ఉప్పునుంతల, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్లు, గ్రామ మహిళా సమాఖ్య భవనం నిర్మాణాల పేరిట స్థానిక తహసిల్దార్ నుంచి అనుమతుల పత్రాలను శనివారం ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి పరిశీలించారు. ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ తప్పనిసరిగారేడియంస్టిక్కర్స్, డాక్యుమెంట్, అనుమతి పత్రాలు, లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూరెన్స్ తదితర డాక్యుమెంట్స్ తప్పనిసరిగా ఉండాలని, ఇసుక తీసుకెళ్తున్న సమయంలో అతివేగంగా వెళ్తే చర్యలుతప్పవని, ప్రభుత్వనియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై హెచ్చరించారు. నియమాల పాటించని ట్రాక్టర్, డ్రైవర్ పై జరిమానా తో పాటు కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మొల్గర నుంచి అనుమతులతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేస్తే ఎవరు ఫిర్యాదు చేసిన డ్రైవర్ తోపాటు ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేయడంజరుగుతుందని హెచ్చరించారు. అనుమతులు లేకుండా సమయపాలన పాటించకుండా ఇసుక ట్రాక్టర్లు ఎవరు నడిపిన, ఎంతటి వారైనా సహించేది లేదని ఎస్ఐ హెచ్చరించారు.

# విద్యార్థులకు వార్త పఠనంపై ఆసక్తి పెంపొందించాలి

◆ పాఠశాల అసెంబ్లీ వార్తల, పట్టణానికి ప్రత్యేక ప్రాధాన్యత
◆ జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలు


ప్రార్థన సమయంలో వార్తలు చదువుతున్న విద్యార్థులు (ఫైల్)

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యతోపాటు సామాజిక అవగాహన, భాషా నైపుణ్యం, పబ్లిక్ స్పీకింగ్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు పాఠశాల అసెంబ్లీ వార్తల పఠనానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ నిర్ణయించింది. ఈ కార్యక్రమం అమలును ప్రధాన అజెండాగా తీసుకొని మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ హెచ్‌ఎం లు, ప్రిన్సిపాల్, స్పెషల్ ఆఫీసర్లు, హెచ్‌ఎంలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పాఠశాల అసెంబ్లీలో కేటాయించిన 15 నిమిషాల సమయంలో కనీసం 5 నుంచి 7 నిమిషాలు కేవలం వార్తల పఠనానికే కేటాయించాలని సూచించారు. వార్తలను ఐదు విభాగాల వర్గీకరించి చదివించాలని ఆదేశించారు. అందులో అంతర్జాతీయ వార్తలు, జాతీయ వార్తలు, ప్రాంతీయ వార్తలు, ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం, నాగర్ కర్నూల్ జిల్లా వార్తలు క్రీడలు, వాతావరణం, జీకే అంశాలు తప్పనిసరిగా ఉండాలని వారు పేర్కొన్నారు. తప్పుడు సమాచారం పాఠశాల స్థాయిలోకి రాకుండా ఉండేందుకు ఉపాధ్యాయులు వార్తల మూలాలను ముందుగానే పరిశీలించాలని, నిజనిర్ధారణ బాధ్యతను తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. అలాగే వార్తలలో ని ఒక క్లిష్టమైన పదాన్ని ఎంపిక చేసి నేటి పదంగా ప్రకటించి,దాని అర్థాన్ని వివరించి స్కూల్ బోర్డ్ పై ప్రదర్శించాలని సూచించారు.విద్యార్థుల మానసికవికాసాన్ని దృష్టిలో ఉంచుకొని నేరాలు, ప్రమాదాలు, విషాదకరమైన, ప్రతికూల వార్తలను చదవకుండా, కేవలం సానుకూలఅభ్యాసన వాతావరణాన్ని ప్రోత్సహించేవార్తలకే అవకాశం ఇవ్వాలని ఆదేశించారు. వార్తలను సాధారణంగా చదివే విధానానికి బదులుగా, ఒక రిపోర్టర్ తరహాలో స్పష్టమైన ఉచ్చారణ, సరేనా స్వరభేధం తో చదివేలా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. పబ్లిక్ స్పీకింగ్ పట్ల ఆత్మవిశ్వాసం పెంచేలా ప్రతివారం వేర్వేరు విద్యార్థులకు అవకాశం కల్పించాలని సూచించారు. అలాగే చదివే వార్తల్లో కనీసం ఒక ముఖ్యమైన వార్తను సోషల్ స్టడీస్, సైన్స్ వంటి సబ్జెక్టులలో అనుసంధానం చేసిఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలని సూచించారు. అసెంబ్లీకి ముందు రోజే వార్తలు సిద్ధమయ్యేలా పర్యవేక్షణ చేయాలని కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలో వ్యక్తిగతంగా పర్యవేక్షించే బాధ్యతను స్థానిక ఎంఈఓ , కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, హెడ్మాస్టర్లు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వార్త పఠనం పై ఆసక్తి పెరిగి, సమాజం పట్ల అవగాహనతో పాటు భాషా నైపుణ్యాలు మరింత పెరుగు పడతాయని విద్యాశాఖ వెల్లడించారు.

## అక్క చేతిగుర్తు మర్చిపోకు..

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి


ఓటర్లకు అభివాదం చేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే

**దేవరకద్ర,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో వివిధ వార్డులలో ర్యాలీ నిర్వహించి, గడప గడపకు వెళ్లి అక్క చేతి గుర్తు మర్చిపోకు అని గుర్తు చేస్తూ, ఓటు వెయ్యండి అంటు, అందర్నీ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆకట్టుకుంటున్నారు. దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, 12 వార్డుల అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా అన్ని విధాల ప్రయత్నాలు చేస్తూ ఆకట్టుకుంటున్నారు.దేవరకద్ర మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. దేవరకద్ర మున్సిపల్ ఓటర్లు కాంగ్రెస్‌కు అనుకూలమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి, కోనరాజశేఖర్, భరత్‌కుమార్, ప్రేమ్‌కుమార్, ఉషనప్ప తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరాలి

### కమలం అభివృద్ధికి చిహ్నం : డీకే స్నిగ్ధా రెడ్డి


ప్రచారంలో ఓట్లను అభ్యర్తిస్తున్న డీకే స్నిగ్ధా రెడ్డి

**గద్వాల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** గద్వాల మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరాలనీ, పట్టణం అభివృద్ధి జరగాలంటే కమలం గుర్తుకు ఓటు వేయాలని బీజేపీ జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధా రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పలు వార్డులలో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్నిగ్ధారెడ్డి మాట్లాడుతూ…మాజీ మంత్రి మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ హయాంలో గద్వాల ఎంతో అభివృద్ధి జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్నమున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మళ్లీ గద్వాల అభివృద్ధిలో దూసుకుపోతోందని ఆమె అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 17,18వవార్డులో బిజెపి అభ్యర్థి కె.మానస త్యాగరాజు,అనురాధ దేవి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గద్వాలలో ప్రస్తుతం ఎలాంటి రాజకీయం నడుస్తున్నదో ప్రజలందరికీ తెలుసు అని అభివృద్ధి జరగాలంటే కేవలం బిజెపితోనే సాధ్యమని అన్నారు.ఈనెల 11న జరిగే ఎన్నికలలో కె.మానస త్యాగరాజు,అనురాధ దేవి ల కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.

## చాయ్ తాగి ఆలోచించండి.. ఓటు మాకే వెయ్యండి అంటూ ప్రచారం


చాయ్ తయారు చేసి ప్రజలకు ఇస్తూ ప్రచారం చేస్తున్న దృశ్యం

**దేవరకద్ర,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి ప్రచారం జోరందుకుంది. శనివారం దేవరకద్ర మున్సిపాలిటీలోని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి కౌకుంట్ల, దేవరకద్ర ,మండలాల అధ్యక్షులు, పాత బస్టాండ్‌లోని ఓ చాయ్ హోటల్లో, పండ్లు, కూరగాయలు,వ్యాపారుల వద్దకు వెళ్లి మూడవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దమయంతి నీ చేతి గుర్తుపై ఓటు వేసి,భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అందులో భాగంగా చాయ్ తాగి ఆలోచించండి, ఓటు మాకే వేయండి అనే నినాదంతో నిర్వహించిన ప్రచారం ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఇదే సందర్భంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, దేవరకద్ర మున్సిపాలిటీలోని మహమూద్ హోటల్ కు వెళ్లి, ఆయన స్వయంగా చాయ్ చేసి, ప్రజలకు ఛాయ్ అందిస్తూ, కాంగ్రెస్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్ ప్రణాళికలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి,ఫారుక్ అలీ, ఇనాయత్ అలీ, వెంకటేష్, కుష్బూ పాల్గొన్నారు.

## బీజేపీ గెలిస్తేనే పట్టణ అభివృద్ధి సాధ్యం

### కర్ణాటక రాష్ట్ర సేడం బీజేపీ మాజీ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ పాటిల్


ప్రచారంలో బిజెపి నాయకులు

**నారాయణపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** బీజేపీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని కర్ణాటక రాష్ట్ర సేడం మాజీ బీజేపీ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ పాటిల్ అన్నారు. నారాయణపేట జిల్లాలో మొదటి వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి సుతారి సత్య రఘుపాల్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ, రాష్ట్ర నాయకులు రతంగ్‌పాండురెడ్డి, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ మాజీ కౌన్సిలర్ అనూష రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంటేనే డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్, టీఆర్ఎస్ ప్రభుత్వాలు పరస్పరం కలిసి రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు అవకాశం ఇస్తే పట్టణాల అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలిపారు. బీజేపీ విజయం సాధిస్తే మౌలిక వసతులు మరింతమెరుగుపడతాయని అన్నారు. అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడతామని నాయకులు హామీ ఇచ్చారు. ప్రజలు ఆలోచించి బీజేపీకి ఓటు వేయాలని వారు పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్‌తోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యం

### మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్ రెడ్డి

**దేవరకద్ర, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీ దేనని మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం దేవరకద్ర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గోపి మాధవి మరియు మిగతా వార్డుల అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు,వార్డ్ ఇన్చార్జిలు పాల్గొని, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకద్ర మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో వేగవంతమైన అభివృద్ధి జరగాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవాల్సిన అవసరంఉందన్నారు. రాబోయే ఎనిమిదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుందని, అందువల్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి పనులు త్వరగా జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## కల్లబొల్లి కాంగ్రెస్ మాటల్ని నమ్మవద్దు

◆ అవినీతికి మారుపేరు బీఆర్ఎస్
◆ బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌కు పునాది మున్సిపల్ ఎన్నికలు
◆ బీజేపీని గెలిపిస్తేనే అభివృద్ధి
◆ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ


అమిస్తాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

**భూత్పూర్,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :** ఎన్నికల ముందు అమలుకు నోచని లెక్కలేనన్ని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చని కల్లబొల్లి కాంగ్రెస్ మాటల్ని ప్రజలు నమ్మే ప్రసక్తేలేదని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో పార్టీ అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారం,రోడ్‌షో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్ల రూపాయలను దండుకుని అవినీతికి పాల్పడినబీఆర్ఎస్,లేనిపోని అమలుకు నోచని హామీలతో ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు,హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ దొందు దొందేనని అరుణ ఆరోపించారు.18ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రు.2వేల ఐదొందల నెల ఫించన్ ఇస్తామని,ఆడపిల్ల పెళ్లికి కల్యాణలక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేక పోయిన కాంగ్రెస్‌ను ఈ మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఎంపీ డీకే అరుణ అన్నారు.దేశంలో మచ్చలేని ప్రధానిగా నరేంద్రమోడి పనిచేస్తున్నారని,2047వరకు భారత దేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని నరేంద్రమోడీ కృషిచేస్తున్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలన్ని కేంద్ర నిధులతో అమలౌతున్నాయని,గ్రామీణ సడక్ యోజన, అమృత ధార పేరిట మంచినీటి సరఫరా,కేంద్ర నిధులతో నిరుపేదలకు మంజూరు చేస్తున్న ఇళ్ల కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అమలౌతున్నాయని,ఇక్కడి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరిట పేరు మార్చి అమలు చేస్తోందని పేర్కొన్నారు.రాబోయే డబుల్ ఇంజన్ సర్కారుకు ఈ మున్సిపల్ ఎన్నికలు పునాదిగా మారాలన్నారు.

**మోది స్కీంలు కావాలా..కాంగ్రెస్ స్కాంలు కావాలా? :**
**బీజేపీ ఎన్నికల ఇంచార్జీ సీకోటి ప్రవీణ్**



ప్రధాని మోదీ స్కీంలు కావాలంటే బీజేపీకి ఓటెయ్యాలి,స్కాంలు కావాలంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటెయ్యాలని ఎన్నికల ప్రచారంలో ఎంపీ డీకేఅరుణతో పాటు పాల్గొన్న బీజేపీ ఎన్నికల ఇంచార్జీ సీకోటిప్రవీణ్ అన్నారు.లక్షలకోట్లు దోచుకున్న బీఆర్ఎస్, అబద్దాల కోరు కాంగ్రెస్ పార్టీలను నమ్మకూడదని,అభివృద్ధి జరగా లంటే నిబద్ధతతో పనిచేసే బీజేపీ పార్టీ అభ్యర్థులకు ఓటెయ్యాలని అన్నారు. భూత్పూర్ గడ్డ బీజేపీ అడ్డ కావాలని పార్టీ నాయకులు, కార్యకర్త లకు పిలుపునిచ్చారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను చిత్తుగా ఓడించాలి :**
**బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ దోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి**

ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల్ని ఈ మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి,బీజేపీని గెలిపించాలని పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జీ దోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. అమిస్తాపూర్‌లో గత మున్సిపల్ ఎన్నికల్లో నాలుగు స్థానాలు గెల్చు కుంటే కొందరు రాజకీయ స్వార్థం కోసం ఇతర పార్టీలో చేరి, రాజకీయ పబ్బం గడుపుతు న్నారని అన్నారు.మోసపూరిత కాంగ్రెస్,బీజేపీ అభ్యర్థుల్ని ఓడిం చాలని పవన్‌కుమార్‌రెడ్డి ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థులుమంగ(1వ వార్డు),సిగురం సంధ్యారాణి(2వవార్డు), పాత్లావత్ సోమ్లునాయక్(3వవార్డు),మండి మన్యం (4వవార్డు) ,ఊరడి మహనంది(5వవార్డు),కెంద్యాల శ్రీనివాస్ (6వవార్డు), లత(7వవార్డు),ఎండి ఫారూక్(8వవార్డు),పాల్యావత్ మోతీబీ క్యానాయక్(9వవార్డు),దిడ్డి లక్ష్మి(10వవార్డు)లతోపాటుపార్టీ నాయకులుగాల్‌రెడ్డి,గూటం శ్రీను,ఎంకంపల్లి మల్లేష్,పట్నం శ్రీశైలం లిక్కి హరినాథ్‌గౌడ్,సదానంద్,తోక నరేందర్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి ఓట్లప్పుడే రైతు బంధు గుర్తొస్తది

- మాజీ సీఎం కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధిచ్చారు
- కాంగ్రెస్‌కు ఓట్లేసి మోసపోకండి
- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


ప్రచారంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**భూత్పూర్,ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** సీఎం రేవంత్‌రెడ్డికి ఓట్లప్పుడే రైతు బంధు గుర్తొస్తదని,ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు కాంగ్రెస్‌కు ఓటేసి మరోసారి మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటోవార్డు నర్సింగాపూర్,శేర్పల్లి,తండాలతో పాటు మూడో వార్డు గోప్లాపూర్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థులు,నాయకులు,కార్యకర్తలు నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆల మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం ఆహర్నిశలు శ్రమించారని,రైతులకునాట్ల సమయంలో రైతుబంధు ఇచ్చారని పేర్కొన్నారు.కల్లబొల్లి మాటలు చెప్పి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రెండేళ్లలో మూడు విడతల రైతు బంధును ఎగ్గొట్టిందని విమర్శించారు.ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్‌ను ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని అన్నారు.శేర్పల్లిలో మాజీ ఎంపీపీ రాచూరి చంద్రమౌళి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే ఆల రోడ్‌షో నిర్వహించారు.ఈ సందర్భంగా శేర్పల్లిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీకాంత్‌తో పాటు పలువురు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.మాజీ ఎమ్మెల్యే ఆల శేర్పల్లి,గోప్లాపూర్‌లలో రోడ్‌షో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యానాయక్,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యాదయ్యతో పాటు రెండోవార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అనుప సుజాత,మూడోవార్డు బీఆర్ఎస్ అభ్యర్థి కాట్రావత్ రాముతో పాటు పార్టీ మండల అధ్యక్షుడు,మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,మేకల సత్యనారాయణ,మనెమోని సత్యనారాయణ,మొహ్మద్ సాధిక్,ఎండి ఖదీర్,ఆకుల వెంకటయ్య,సత్తూర్ అశోక్‌గౌడ్,వడ్ల బ్రహ్మయ్య,గొడుగు వెంకటరాజు పాల్గొన్నారు.

## బిజెపి జోరు.. ప్రత్యర్థుల బేజారు

◆ 3వ వార్డులో గెలుపు దిశగా బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి లక్ష్మీప్రియ ఆంజనేయులు
◆ ప్రచారంలో పాల్గొన్న ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


ప్రచారంలో పాల్గొన్న ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** బిజెపి అభ్యర్థికి వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్షాలు బేజారు అవుతున్నాయని మహబూబ్‌పగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఇంఛార్జి, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మూడవ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థిలక్ష్మీ ప్రియ ఆంజనేయులు హౌసింగ్ బోర్డ్ కాలనీలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా వారులో రామచంద్రారెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామీలను ఇచ్చి ప్రజల్ని మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో చెప్పుకుంటూ ప్రచారం చేసుకుంటుందని దుయ్యబట్టారు. రాబోయే కాలంలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే ఇప్పటినుండి మార్పు రావాలని మూడవ డివిజన్‌లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చినారు. మూడో వార్డులో బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయం అయినట్లు కనిపిస్తుందని జోస్యం చెప్పారు.

## సకాలంలో ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

**నారాయణపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని ఓటర్లకు ఓటరు స్లిప్పుల పంపిణీ కొనసాగుతోంది. ఈ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు తప్పనిసరిగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ఎవరికైనా ఓటరు స్లిప్పులు అందకపోతే మున్సిపల్ కార్యాలయంలోని ఓటరు స్లిప్పుల పంపిణీ ఇంచార్జి శివకుమార్, జూనియర్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని తెలిపారు. ఇందుకు సంబంధించి 93470 71852 నంబర్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ అజీమ్, టౌన్ ఆర్పీ జ్యోతి పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మండల నాయకులు



**నవాబుపేట, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నవాబుపేట మండల కాంగ్రెస్‌నాయకులు మహబూబ్‌నగర్ కేంద్రంలో కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా డివిజన్ గెలుపు కోసం కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారంలో పాల్గొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జ్‌గా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, జిల్లా మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ సూచన మేరకు మహబూబ్‌గర్ డిసిసి తరపున ఇంఛార్జిలుగా నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను నియమించిన సందర్భంగా 40వ డివిజన్ అభ్యర్థి శ్రీ పూజిత, 37 వ డివిజన్ అభ్యర్థి నేహశ్రీ తో కలిసి వార్డులో తిరిగి ప్రచారం చేశారు. అనంతరం జిల్లా డిసిసి అధ్యక్షులు సంజీవ్ మీదిరాజ్‌ని మండల నాయకులు కలిశారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, యువజన అధ్యక్షులు నీలకంఠం, ఏంసి డైరెక్టర్ శివకుమార్, కాంగ్రెస్ నాయకులు బంక వెంకటయ్య, అంజన్ కుమార్, కోట్ల రాజేష్, ఆనంద్, కొల్లి నరసింహులు మరికంటి నర్సింలు సిద్దు,గొల్ల రాజు యాసీన్,నాగరాజు, ఎరుకలి రాము తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి స్వాతి హరిబాబు ప్రచారానికి అపూర్వ స్పందన


వార్డు ప్రచారంలో జి. స్వాతి హరిబాబు

**వనపర్తి రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికల బరిలో ప్రధాన పార్టీలు అధికార కాంగ్రెస్ పార్టీ, మరోపక్క జాతీయ బిజెపి పార్టీ ఉండగా భారత రాష్ట్ర సమితి 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న జి. స్వాతి హరిబాబు వైపు వార్డు ప్రజలు మొగ్గుచూపుతున్నారు. ఎక్కడ చూసినా 11వ వార్డులో ఆమె ప్రచారానికి ప్రతి ఇంటి నుంచి కుంకుమ బొట్టు పెట్టి ఆమెను ఆదరిస్తూ అభిమానిస్తున్నారు. ఇంటి ఆడపిల్లను మహిళలు ఆదరిస్తూ ఈ ఎన్నికల్లో గెలుపు ఖాయమని ఆమెకు ధైర్యం భరోసా కల్పిస్తూఆ వార్డు ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుపై పోటీ చేస్తున్న వారి వైపు ఏకతాటిగా ముందుకు వస్తున్నారు. ఇతర పార్టీల ప్రచారం కంటే అత్యధికంగా ప్రజలు భారీ ఎత్తున తండోపతండాలుగా తరలివస్తూ ప్రచారంలో పాల్గొంటూ అందరిని ఒక్కసారిగా ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ప్రచారం కొనసాగించడం విశేషం. 11వ వార్డులో ప్రతి సమస్యను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని ప్రజల మధ్య నిరంతరం పనిచేస్తూ ప్రజా నాయకురాలుగా పని చేస్తానని ఆమె ప్రజలకు బలమైన భరోసా కల్పిస్తూముందుకు సాగుతున్నారు.వార్డులోని విద్యా వంతులు, మేధావులు,నిరుద్యోగ యువతీ, యువకులు, మహిళలు, రిటైర్డ్‌పొందినఉద్యోగులు ప్రతిఒక్కరు తమనుఆదరిస్తున్నారని ఇక్కడ చూసిన ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు.

## అన్న గెలుపులో తాను భాగస్వామ్యం కావాలని..

### వార్డు ప్రజల కోసం అంబులెన్స్ ఇస్తానని ప్రకటించిన కోట్ల ప్రభాకర్

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** తన అన్న,వదినల గెలుపులోభాగస్వామ్యం కావాలని, నమ్మి ఓటేసిన ప్రజలకు ఎంతో కొంత మేలు చేయాలని దృఢ సంకల్పంతో వార్డు ప్రజల శ్రేయస్సు కోసం అంబులెన్స్‌ను అందజేస్తానని కోట్ల ప్రభాకర్ ప్రకటించడం పట్టణంలో చర్చనీయాంశం అయింది. 37వ డివిజన్ బిఆర్ఎస్ నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా రాణి కోట్లనర్సింలు నిలబడ్డారు. కోట్ల నరసింహులు సోదరుడు కోట్ల ప్రభాకర్ గత పది సంవత్సరాలకు పైగా వార్డులో అనేక సేవా కార్యక్రమాలు చేసి తన సేవా భావాన్ని చాటుకున్నారు. ఆపదలో సమయానికి అంబులెన్స్అందక ఏ ఒక్కరు కూడా ప్రాణాపాయస్థితిలోకి వెళ్లకూడదని సదుద్దేశంతో వార్డు ప్రజల కోసం అంబులెన్స్ ఇస్తానని ప్రకటించారు. కోట్ల రాణి నరసింహులునుభారీ మెజార్టీతో గెలిపించాలని కోట్ల కుటుంబ సభ్యులు ఎల్లవేళలా స్థానికంగానే ప్రజలకు అందుబాటులో ఉండి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కోట్ల కుటుంబ సభ్యుల సేవలను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశంసించారు. ప్రజాసేవే పరమావధిగా కోట్ల కుటుంబ సభ్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారని వారిని ఆశీర్వదించి వార్డు అభివృద్ధికి బాటలు వేయాలని ఈ సందర్భంగా మంత్రి వార్డు ప్రజలను కోరారు.

## దేవరకద్రలో బిఆర్ఎస్ ప్రచార జోరు

**దేవరకద్ర, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బలపరిచిన 1వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మాధవి యుగేందర్ రెడ్డికి మద్దతుగా 1వ వార్డులో గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి మాధవియుగంధర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో 1వ వార్డ్ ఇంచార్జి మాజీ సర్పంచులు శ్యాంసుందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రమేష్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, జీనుగరాల అజిలాపురం గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## బయోమెట్రిక్ అప్‌డేట్ వేగవంతం చేయాలి : కలెక్టర్ విజయేంద్ర బోయి

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక శిబిరాలు, సమీపఆధార్ కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాలో ప్రస్తుతం మీసేవ, పోస్టల్ , బ్యాంక్స్ మరియు పాఠశాల విద్యాశాఖల ద్వారా వివిధ మండలాలలో కలిపి మొత్తం 118 ఆధార్ నమోదు/అప్డేట్ కేంద్రాలు పనిచేస్తున్నట్లు సమీక్షలో అధికారులు కలెక్టర్‌కు వివరించారు. తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాలు, పిహెచ్‌సీలు, ప్రభుత్వ కార్యాలయాలలోఉన్న శాశ్వత నమోదు కేంద్రాల పనితీరును సమావేశంలో సమీక్షి ంచారు. ప్రస్తుతం పనిచేయని కేంద్రాలను తక్షణం ప్రారంభించేందుకు సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే అడ్డాకల్, భూత్పూర్, మూసాపేట, మహబూబ్‌నగర్ రూరల్, మహ మ్మదాబాద్, కౌకుంట్ల మండలాలలో కొత్త శాశ్వత ఆధార్ కేంద్రాల ఏర్పాటు కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, తెలంగాణ ఆధార్ ప్రాజెక్ట్ అధికారి నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్, జిల్లా మహిళా, శిశుసంక్షేమ అధికారిణి జరీనా బేగం, సీపీఓ రవీందర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్, పోలీస్, పోస్టల్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సర్వేలన్నీ కాంగ్రెస్ వైపే..

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలోరాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఖాజాపాషా, తఖి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలి



కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శిస్తున్న ఎండి సబిత

**గద్వాల ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో మహిళలకు ఇచ్చే వివిధ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉపాధిపొంది ఆర్థికంగా ఎదగాలని క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ రాష్ట్ర ఎండి సబిత అన్నారు. శనివారం గద్వాలలో పర్యటించిన ఆమె రాస్ మొబైల్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం2025 సంవత్సరంలో క్రిస్మస్ సందర్భంగా వివిధ చర్చిలకు వైట్ వాష్, ఎలక్ట్రికల్ లైటింగ్ కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పలు చర్చిలను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ ఇంచార్జి జిల్లా అధికారిని నుషిత, సొసైటీ మేనేజర్ బెనహర్ రాస్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**బిజినేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(అటానమస్)లో గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు అమరవాది మనోజ్ కుమార్ తెలిపారు. అధ్యక్షులుగా అమరవాది మనోజ్ కుమార్, జనరల్ సెక్రెటరీగా జి.రమేష్, ఉపాధ్యక్షులుగా ప్రవళిత, ట్రెజరర్‌గా రాములుతో పాటు ఐదుగురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వివరించారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శిలు మనోజ్ కుమార్, రమేష్‌లు మాట్లాడుతూ గెస్ట్ లెక్చరర్‌లకు అవర్ బేస్డ్ విధానం తొలగించి కన్సల్డేట్ పే ఇచ్చే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావ డానికి తమ వంతుగా కృషి చేస్తామని, గెస్ట్ అధ్యాపకులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే విధంగా పోరాడుతామని తెలియజేశారు.

## శివదీక్షా స్వాములకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం



పాదయాత్రగా వెళ్తున్న స్వాములకు మందులు అందజేస్తున్న సర్పంచ్ నాగయ్య

**బిజినేపల్లి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శ్రీశైల క్షేత్ర దర్శనానికి కాలినడకన వెళ్తున్న శివ స్వాములు, భక్తులకు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ఆరోగ్య శిబిరం మంగనూరు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు లట్టుపల్లి వైద్యాధికారి డా. టి.ప్రసన్న తెలిపారు. గ్రామ శివారులోని కేఎల్‌ఐ పక్కన హనుమాన్ దేవాలయం వద్ద శివ స్వాములకు నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ జాలం నాగయ్య ప్రారంభించారు. ఈ ప్రాంతం నుండి వెళ్తున్న స్వాములందరికీ ఆరోగ్యంగా శ్రీశైలం చేరుకునే విధంగా అవసరమైన ప్రథమ చికిత్స సేవలు అందించాలని సర్పంచ్ నాగయ్య యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్య కార్యకర్త పి.జ్యోతి, ఆశా కార్యకర్తలు శారద, కృష్ణవేణి, నాగమ్మ, బాలమణి, పద్మ, అనిత, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు

**ఎర్రవల్లి ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఎర్రవల్లి మండల కేంద్రం బెటాలియన్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల దగ్గర గుంతలు ఉన్నట్టు పిల్లలు ఇబ్బంది పడుతున్నారనిప్రధానోపాధ్యాయులు సర్పంచ్‌నీ కోరడంతో బెటాలియన్ కమండెంట్ సహకారం తో సర్పంచ్ అనిత కృష్ణ సాగర్ మట్టి వేయించి చదును చేయించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ అనితకృష్ణసాగర్ కీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మద్దిలేటి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీమతి పద్మవెంకటన్న, గ్రామ పెద్దలు పెద్దలక్ష్మన్న పాల్గొన్నారు.

## మద్దూరులో ముమ్మర వాహనాల తనిఖీలు

### రూ.1.30 లక్షల నగదు సీజ్

**మద్దూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ డా.వినీత్ ఆదేశాల మేరకు మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలో పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. ఎస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో అక్రమంగా నగదు తరలిస్తున్న ఓ వ్యక్తిని పట్టుకుని అతని వద్ద నుంచి రూ.1,30,000 నగదును స్వాధీనం చేసుకుని నిబంధనల ప్రకారం సీజ్ చేశారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 21మంది వాహనదారులపై కేసులు నమోదు చేసి రూ.11,500 జరిమానా విధించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంతవరకు తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ విజయ్ కుమార్ హెచ్చరించారు.



వాహనాల తనిఖీలు చేస్తున్న పోలీసులు

# పాఠశాలకు రహదారి ఏర్పాటు చేయండి

## ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపుకు డీడీలు చెల్లించి ఐదేళ్లు గడిచినా ఫలితం శూన్యం

**ధన్వాడ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ధన్వాడ మండల కేంద్రంలో నారాయణపేట వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకుని నిర్మించిన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు ఇప్పటికీ సరైన రహదారి లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. గత ప్రభుత్వ హయాంలో బాలికల ఉన్నత పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేసినప్పటికీ, విద్యార్థినులు సురక్షితంగా పాఠశాలకు చేరుకునే రహదారిని ఏర్పాటు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని స్థానిక ప్రజాసంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు నేరుగా దారి లేకపోవడంతో బాలికల ఉన్నత పాఠశాలకు వచ్చే విద్యార్థినులు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లోపలి నుంచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఈ పరిస్థితి విద్యార్థినుల భద్రతకు ముప్పుగా మారుతోందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో బాలికల ఉన్నత పాఠశాలకు రహదారి ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో నారాయణపేట్ వెళ్లేరహదారిలో అడ్డంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించేందుకు సంబంధిత శాఖలకు బ్యాంకు ద్వారా డీడీలు కూడా చెల్లించడం జరిగిందని బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం ధన్వాడ మండల ఎంఈఓ ఎం.గాయత్రి వెల్లడించారు. అయితే ఐదు సంవత్సరాలు గడిచినా



తొలగించాల్సిన ట్రాన్స్‌ఫార్మర్





జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల

ఇప్పటివరకు ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపుగానీ, రహదారి పనులుగానీ ప్రారంభం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సమస్యపై బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయులు, పలు ప్రజాసంఘాల నాయకులు అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చెల్లించిన డీడీల ఆధారంగా అయినా వెంటనే రహదారి పనులు చేపట్టి బాలికల పాఠశాలకు సురక్షితమైన మార్గాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు నారాయణపేట జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ సందర్భంగా ధన్వాడ మండల ఎంఈఓ ఎం. గాయత్రి మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు రహదారి లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. ఇప్పటికే ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపునకు సంబంధించిన డీడీలు చెల్లించాం. అయినప్పటికీ పనులు జరగకపోవడం వల్ల బాలికలు అనవసర ఇబ్బందులు పడుతున్నారు. బాలికల భద్రత, విద్యాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ తొలగించి రహదారి పనులు ప్రారంభించాలని ఆమె స్పష్టం చేశారు.

# స్థానికుడిని..మీలో ఒకడిని..

- ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా.
- 53వ డివిజన్ పోరులో గెలిచేది మనవాడేనా



ప్రచారం చేస్తున్న 53వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి మద్దూరి రాఘవేందర్

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** స్థానికుడిగా.. అందరిలో ఒకడిగా ఉన్నతనను ఆదరించి అవకాశం కల్పించాలని అభివృద్ధి చేసి చూపిస్తానని 53వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి మద్దూరి రాఘవేందర్ వార్డు ప్రజలను వేడుకున్నారు. మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఎన్నికల వేళ 53వ డివిజన్ రాజకీయం రసవత్తరంగామారింది. ఇక్కడ ప్రధాన పార్టీల మధ్య పోటీ నెలకొన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజల నాడి మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి మద్దూరి రాఘవేందర్ వైపుఉన్నట్లు స్పష్టమవుతోంది. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీ గత పాలకులు డివిజన్ అభివృద్ధిని గాలికొదిలేసిందని స్థానికులు మండిపడుతున్నారు. ఈనేపథ్యంలో స్థానికంగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిని ఎన్నుకోవాలని ఓటర్లు నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది., మద్దూరి రాఘవేందర్ స్థానికుడు కావడం, ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉండటం ఆయనకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే రవీంద్ర నగర్ కాలనీలో పలు అభివృద్ధి పనులు జరగడం గమనార్హం. 'రాఘవేందర్‌ను గెలిపించండి.. కాలనీ అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేద్దాం"అని ఎమ్మెల్యే ఇచ్చిన పిలుపుకాలనీ వాసుల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది. ముఖ్యంగా బ్రహ్మణ వాడిలో చాల పనులు పెండింగ్‌లో ఉన్నాయని త్వరలోనే అన్న సమస్యలు పూర్తయని హామి ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడే మద్దూరి రఘుకి తమ మద్దతు అని బాహాటంగానే చెప్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థి కావడం అందులోనూ ఎమ్మెల్యే అండ దండలు ఉండడంతో గెలుపు దిశగా అడుగులు పడుతున్నట్టు తెలుస్తున్నది.

## వార్డు అభివృద్ధి బాధ్యత నాది..

- అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తాం
- 24వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి రాధా గోవర్ధన్ గౌడ్



ప్రచారం చేస్తున్న 24వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి రాధా గోవర్ధన్ గౌడ్

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** 24వ డివిజన్ అభివృద్ధి బాధ్యత తనదని, డివిజన్ ప్రజలు ఆశీర్వదించాలని కాంగ్రెస్ అభ్యర్థి రాధాగోవర్ధన్‌గౌడ్ ప్రజలను కోరారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ మధురానగర్, నాగేంద్ర కాలనీ, మర్లు, విగ్నేశ్వర్ కాలనీ, ఎస్ఆర్ నగర్, శ్రీరామ కాలనీ గడపగడప తిరుగుతూ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. వారికి అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఇప్పటికే వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు దగ్గరుండి చేయించడంతో ప్రచారంలో అడుగడుగునా ప్రజలు ఆ విషయాలను గుర్తు చేసుకుంటూ ముందుకు సాగారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, పట్టణంలో అన్ని వార్డులను కాంగ్రెస్ విజయదుందుభి మోగిస్తుందని, 24వ డివిజన్ ప్రజలు కూడా తనను గెలిపించి వార్డు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. పదేళ్లలో బిఆర్ఎస్ వార్డును పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండు ఏళ్లలోనే సీసీ రోడ్లు డ్రైనేజీ పనులు పారిశుధ్య పనులు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రామ్మోహన్ అశోక్, అశోక్ గౌడ్, అరుణ, మని మారుతి, రాములు, కృష్ణయ్య, మహిళా నాయకురాలు లత, మైన, నిర్మల, పార్వతమ్మ, జ్యోతి, సుశీల, ఫాతిమా బేగం, ఐమత బేగం పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన డా.ఎం. ఏ. ఫహీంకు సన్మానం





పదవి విరమణ పొందిన డాక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** నిజామియా టి.బి.కాలేజి చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా జనవరి 31 న పదవీ విరమణ పొందిన డా.ఎం. ఏ. ఫహీంకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని ఆయుర్వేద వైద్యశాలలో డిపార్ట్ మెంట్ ఆఫ్ ఆయూష్ జిల్లా వైద్యాధికారులు పదవీ విరమణ సన్మానం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఆయూష్ జిల్లా వైద్యాధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. యం చంద్రశేఖర్, సినియర్ మెడికల్ ఆఫీపర్ డా. రూత్, సినియర్ మెడికల్ ఆఫిసర్, డా. సురేష్ చౌహాన్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ ఆద్వర్యంలో ఆయన మహబూబ్ నగర్ జిల్లాలో ఆయుష్ మెడికల్ కళాశాలలో 17 సంవత్సరాలు సుదీర్ఘంగా సేవలు అందించి చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పదవీ విరమణ పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, స్థానికులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఆదరించండి..

- అభివృద్ధి చేసి చూపిస్తా
- 30వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి లక్ష్మి లింగం యాదవ్



ప్రచారం చేస్తున్న 30వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి లక్ష్మి లింగం యాదవ్

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** బండమీదిపల్లి అభివృద్ధి తన బాధ్యత అని, తనను ఆదరించి అవకాశం కల్పిస్తే 60 డివిజన్లో బండమీదిపల్లిని నెంబర్‌వన్‌గా మారుస్తానని 30వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి లక్ష్మి లింగం యాదవ్ ప్రజలను వేడుకున్నారు. డివిజన్లో అన్ని వర్గాల ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. పార్టీలు మోసం చేసిన తనను ప్రజలు ఏనాడూ మోసం చేయలేదని హక్కున చేర్చుకున్నారని వార్డు ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగాతాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచినట్లు తెలిపారు. కావున ప్రజలు మరొకసారిసిలిండర్ గుర్తుపై ఓటువేసి తనను ఆశీర్వదించివార్డు అభివృద్ధికిబాటలు వేయాలని ప్రజలను వేడుకున్నారు.

## రేఖ శర్మను కలిసిన సాహితి రెడ్డి



**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** జాతీయ మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ రాజ్యసభ సభ్యురాలు రేఖా శర్మను బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం మహబూబ్‌నగర్‌కు విచ్చేసిన ఆమెను జిల్లా పార్టీ కార్యాలయంలో కలిసి సన్మానించారు. వారితోపాటు ఖైరతాబాద్ మాజీ శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి కూడా ఉన్నారు.

## భూత్పూర్ మునప్ప జాతరలో అన్నదానం నేడు

**భూత్పూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** భూత్పూర్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ మునిరంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు రెండ్రోలుగా ఘనంగా జరుగుతున్నాయి. వారం రోజుల పాటు నిర్వహించే ఈ జాతర మహోత్సవాలలో రెండో రోజైన శనివారం రాత్రి స్వామివారి రథోత్సవం(తేరు) అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు, శివస్వాములు స్వామివారి తేరును హరిహరనామ జపాలతో భక్తితోలాగారు. జాతరలో ఆది, సోమవారాలు రెండ్రోజుల పాటు ఆనవాయితీగా ప్రతీ ఏటా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి మురళిధర్‌గౌడ్(టీఎంగౌడ్)భవాని దంపతులు అన్నదానం నిర్వహిస్తున్నారు. వీరు స్వామివారి పట్ల ఉన్న భక్తితో జాతర భక్తులకు గడిచిన ఆరేళ్లుగా అన్నదానంనిర్వహిస్తున్నారు. మునిరంగస్వామి పట్ల టీఎంగౌడ్-భవాని దంపతుల అచంచల భక్తికి గ్రామ పెద్దలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రశంసించారు. జాతరలో ఆదివారం రాత్రి భక్తుల వినోదం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు బోరింగ్ నర్సింహులు తెలిపారు.

## పాలకొండ డివిజన్‌ను నెంబర్ వన్ చేస్తా..

- ఎనిమిదో వార్డు డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి సరస్వతీ నరేందర్



ప్రచారం నిర్వహిస్తున్న ఎనిమిదో వార్డు డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి సరస్వతీ నరేందర్

**మహబూబ్‌నగర్ టౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** పాలకొండ ఎనిమిదో డివిజన్ ను మహబూబ్ నగర్ కార్పొరేషన్‌లోనే నెంబర్ వన్‌గా మారుస్తానని ఎనిమిదవ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి సరస్వతీ నరేందర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రెండేళ్లలో అధికారంలో లేకున్నా కూడా వార్డు అభివృద్ధికి నిరంతరం శ్రమించానని తెలిపారు. వార్డ్ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా శ్రమిస్తానని అన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో బిఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు వార్డు ప్రజలకు చేరువ చేశానని గుర్తు చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, పాలమూరు పాలకొండ వైపు చూసేలా అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## ఏపీ గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం



**జడ్చర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఏపీ గ్రంథాలయ చైర్మన్, శ్రీశైలం టెంపుల్ శాలివాహన సత్రం అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర కుమ్మరి (శాలివాహన)ను జడ్చర్ల కౌన్సిలర్ లత నివాసంలో శనివారం సంఘం తరపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ లతా, రాజు జడ్చర్ల నియోజకవర్గం కుమ్మరి సంఘం అధ్యక్షులు కొండలు గారు అజయ్, ఎల్లప్ప, వెంకట్, రవిశంకర్, గోపాల్ ,పవన్ గుండెడ్, రవితేజ, రమేష్, రాఘవేందర్, బాలరాజు, తిరుమలేశ్, శివ , ప్రవీణ్, కుమార్, సుధాకర్, వినోద్ ,సాగర్, వెంకటయ్య తదితరులు, పాల్గొన్నారు.

## నియోజక వర్గ స్థాయి క్రీడా పోటీల నిర్వహణ

**నర్వ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** సీఎం కప్ మండల స్థాయి పోటీల్లో పాల్గొని గెలు పొందిన వారు ఈనెల 9వ తేదీన నర్వ మండల పరిధిలోని పాతర్చెడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించే నియోజకవర్గస్థాయి పోటీలలో పాల్గొనాలని టోర్నమెంట్ కన్వీనర్ రాంరెడ్డి క్రీడల ఇంఛార్జి పిడి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. సీఎం కప్ 2025,26 మక్తల్ నియోజకవర్గస్థాయి పోటీలను పాతర్చెడ్ లో సోమవారము నిర్వహించడం జరుగుతుంది. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, మొదలగు ఆటలు నిర్వహించబడును. మక్తల్, మక్తల్ అర్బన్ ,ఉట్కూర్, మాగనూర్, కృష్ణ, నర్వ, అమరచింత, ఆత్మకూర్, ఆత్మకూర్ అర్బన్ స్థాయిలో ఎంపిక కాబడిన క్రీడాకారులు తమ యొక్క ఆధార్ కార్డు, సీఎం కప్ రిజిస్ట్రేషన్ పత్రంతో హాజరు కావాలన్నారు.

## మద్యం సేవించరాదని చెప్పినందుకు భర్త ఆత్మహత్య

**ఎర్రవల్లి ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** భర్తను మద్యం సేవించవద్దని చెప్పినందుకు పురుగుమందు తాగిఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇటిక్యాల మండల కేంద్రంలో జరిగింది. ఇటిక్యాల కు చెందిన బోయ తాయన్న వయసు 45 సంవత్సరాలు ప్రతిరోజు మద్యం సేవించేవాడని భార్య పద్మమ్మ వద్దని నివారించినందుకు వ్యవసాయపొలంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గమనించిన ఆమె మరిది కుమారుడు సమాచారం అందించాడు. హుటాహుటిన తాయన్నను గద్వాల ఆసుపత్రికి తరలించి చికిత్స నిమిత్తం మెరుగైన చికిత్స కొరకు కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని తన భర్త ఆత్మహత్యకు ఎవరు కారణం కాదని ఆమె తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఇటిక్యాల పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మూష గోపాల్‌కు మాజీ ఎమ్మెల్యే ఆల ఘన నివాళి

**భూత్పూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదోవార్డు అమిస్తాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మూష బాలస్వామి పినతండ్రి మూష గోపాల్ శుక్రవారంరాత్రి మృతి చెందాడు విషయం తెల్సుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అమిస్తాపూర్‌కు చేరుకుని మూష గోపాల్ మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంట పార్టీ మండల అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ ముడా డైరెక్టర్లు మూష సాయిలు, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్‌తో పాటు నాయకులు మొహ్మద్ సాధిక్, మనెమోని సత్యనారాయణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR TGHB COMPLEX, 1st FLOOR, MJ MARKET, HYDERABAD**

**A.C.P. NO : 297 OF 2025**

Between :

**KAPIL CHITS (HYD) PVT. LTD.**
FHT22J-24, ABIDS Branch.
**...DISPUTANT**

AND

**Mr. TIRUPATHAIAH MADDA & OTHERS ...OPPONENTS**

To,

**1. Mr. Tirupathaiah Madda,** S/O M Anjaneyulu, Aged About: 34years, Occ: Business, R/O. H.No. C-363, Shakhapur, Addakal Mandal, Kondur Mahabubnagar, Telangana.

**2. Mr. Rakesh Goud Bangi,** S/O. B. Anjaneyulu, Aged About 39 Years, Occ: 1a Emp Id No. 20125838 Dept L1100193 Western Andhra Tollway Limited Li00193 Dept Hyderabad Telangana, R/O. H.No. 4-45, B C Colony Shakhapur, Addakal, Mahabubnagar, Telangana.

**3. Mr. Bharath Kumar Bangi,** S/O Anjaneyulu, Aged About 33 Years, Occ: Test Analyst Emp Id No. 791181 Infosys Limited Hyderabad, Telangana, R/O. Plot No. 182, Jyothi Nagar, Attapur, Hyderabad, Telangana.

**4. Mr. Muralidhar Reddy Sheri,** S/O. S Parvath Reddy, Aged About 33 Years, Occ: Branch Manager Kapil Chits Hyderabad Pvt Limited, R/O. A-118, Mayur Kushal Complex, Abids, Hyderabad, Telangana.

**5. Mrs. R. Lavanya,** W/O. P. Ravi Kumar, Aged About 49 Years, Occ: Accounts Officer, Kapil Chits Hyderabad Pvt Limited, R/O. A 118, Mayur Kushal Complex, Abids, Hyderabad, Telangana.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of **Rs. 70,776/-**. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the **24-02-2026 at 1:00 PM** failing which the matter will be decided exparte in accordance with law.

By order of the court.

**J. SRINIVAS REDDY**
**Advocate,**
Hyderabad.